# తిరుపతి - చిత్తూరు

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

30 ఏళ్ల ప్రస్థానం వార్త 30 వార్షికోత్సవం 1996 - 2026


## గాలివాన బీభత్సం.. పంటలు నష్టం



రామకుప్పం, మే 24 ప్రభాతవార్త

మండలంలోని ననియాల, 89 పెద్దూరు, ఆరిమానుపెంట, గుంటూరు తండా పరిసర ప్రాంతాల్లో గాలివాన బీభత్సానికి పంటలు నష్టమయ్యాయి. ఆదివారం సాయంత్రం ఉరుములు మెరుపులతో కూడిన వడగండ్ల వానతో మామిడి, బీన్స్, టమోటా, పూల తోటలు, తదితర పంటలు పాక్షి కంగా దెబ్బతిన్నాయి. గుటూరు తండాలో పిడుగు పడి కొబ్బరి చెట్టు

## కాణిపాకం ఆలయానికి రూ.2.40 లక్షల విలువగల సరుకులు

కాణిపాకం, మే 24 ప్రభాతవార్త:



కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామి దేవస్థానంలో జరుగుతున్న శాశ్వత నిత్యన్నదాన పథకానికి ఓ భక్తుడు ఆదివారం రూ.2.40 లక్షలు విలువ కల్గిన సరుకులను విరాళంగా అందజేశారు. మధ్యప్రదేశ్ రాష్ట్రం ఇండోర్‌కు చెందిన సీతాల్ అనే భక్తుడు రూ.2.40 లక్షల విలువైన 2 టన్నుల బియ్యం, చక్కెర, ఉప్పు, పప్పు, వివిధ రకాల ముడి సరుకులు ఆలయానికి విరాళంగా అందజేశారు. వీటిని ఆలయ ఇఓ కె.పెంచల కిషోర్‌కు అందజేశారు. దాతలకు ఆలయ సంప్రదాయం ప్రకారం స్వామి వారి ప్రత్యేక దర్శనం కల్పించి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఎఫ్ఓ నాగేశ్వరరావు, సూపరిటెండెంట్ కోదండపాణి తదితరులు పాల్గొన్నారు.

### యుపిఎస్‌సి సివిల్స్ ప్రిలిమినరీ పరీక్ష-2026

## కేంద్రాల తనిఖీ




తిరుపతి, మే 24 ప్రభాతవార్త:

ఆదివారం తిరుపతిలో నిర్వహిస్తున్న యుపిఎస్‌సి సివిల్స్ ప్రిలిమినరీ పరీక్షలు-2026 సందర్భంగా తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్,జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, ఐపీఎస్., గారు పరీక్ష కేంద్రాలను సందర్శించారు. వెంకటేశ్వర యూనివర్సిటీ ఇంజనీరింగ్ విభాగం , పద్మావతి మహిళా కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాలను పరిశీలించారు. పరీక్షల నిర్వహణ విధానం, అభ్యర్థులకు కల్పిస్తున్న సౌకర్యాలు, హాల్‌లో అమలు చేస్తున్న నిబంధనలను అధికారులు పరిశీలించారు. కేంద్రాల వద్ద చేపట్టిన భద్రతా ఏర్పాట్లను పరిశీలించి, పరీక్షలు ఎలాంటి అంతరాయం లేకుండా ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులకు సూచించారు. అలాగే మధ్యాహ్నం నుండి నిర్వహించనున్న రెండవ పేపర్‌కు సంబంధించి అభ్యర్థులు సమయానికి కేంద్రాలకు చేరుకునేలా ట్రాఫిక్ నియంత్రణ, ప్రత్యేక పోలీసు బందోబస్తు, సీసీ కెమెరా పర్యవేక్షణ తదితర ఏర్పాట్లను సమీక్షి ంచారు.

## శ్రీకాళహస్తీశ్వరాలయానికి పోటెత్తిన భక్త జనం



### సిపార్సులకు అందలం: సామాన్య భక్తుల సంకటం
### ట్రాఫిక్‌చిత్తడిలో సతమతం

శ్రీకాళహస్తి,మే 24 ప్రభాతవార్త

'బాబోయ్ ఇదేక్కడి జనం. వరుస సెలవులతో శ్రీకాళహస్తీశ్వరాలయం కిట కిట.' ముఖ్యంగా సన్నిధివీధిలోని నాల్గవ గేటు వద్ద పరిస్థితి ఆగమ్యగోచరంగా మారింది.శ్రీకాళహస్తీశ్వరాలయంలో దళారుల దందాకు చెక్ పెట్టాలని ప్రభుత్వం ఎన్ని సంస్కరణలు ప్రవేశ పెడుతున్న గాడితప్పి వ్యవస్థ దారికి రావటం లేదు. రోజు రోజుకు ఆలయంలో దళారుల ప్రాధాన్యత పెరిగిపోతుంది.రాజకీయ ముసుగులో ఇక్కడ ప్రవేశిస్తున్న వారు అధికారులు,సిబ్బందికి సవాలుగా మారుతున్నారు.ఇక్కడ ఎవరెవరు? అనేది అంతుపట్టకుంది.ఎవర్నైనా ప్రశ్నిస్తే బెదిరింపులు అధికమయ్యాయి. ఓ వైపు దళారులు మరో వైపు 'సిఫార్సు ఉత్తరాల'తో ఆయోమయంగా మారింది. ఇక దేవాదాయశాఖ, ఆర్‌టిసి, పోలీసు శాఖల మధ్య సమన్వయ లోపంతో సన్నిధివీధిలో ట్రాపిక్ సమస్య జటిలమౌతుంది. రద్దీ సమయాల్లోనైనా బిక్షాల గాలిగోపురం నుంచి సన్నిధివీధిలోకి బస్సులను ప్రవేశించక ఆపటంలో శాఖలు చొరవ చూపటం లేదు.దాంతో ట్రాఫిక్ అస్తవ్యస్తంగా మారింది.

**ఇఓ తిష్టవేసినా . . .**

శ్రీకాళహస్తీశ్వరాలయంలో వారంలో నాలుగురోజులు విపరీతంగా భక్తులుంటారు. ఈ సమయంలో దళారుల దందా విచ్చల విడిగా వ్యవహారిస్తున్నారనే ఆరోపణలున్నాయి. ఈ నేపధ్యంలో ఇక్కడ పరిపాలనను చక్కబెట్టటానికి ఇఓ బికె వెంకటేశులు ప్రతి నిత్యం ఆలయంలో తిష్టవేస్తున్నారు.అయినా పరిస్థితి అదుపు కావటం లేదు. ఆయన నిత్యం ఆలయంలోనే సంచరిస్తూ పర్యవేక్షిస్తున్నారు. అయితే సిఫార్సులతో సిబ్బంది తల్లడిల్లుతున్నారు.గేట్ల వద్ద సిబ్బంది ఎవర్నైనా ప్రశ్నించాలంటే భయపడుతున్నారు.ఎవరు ఎవర్ని ప్రశ్నించాలన్నా ఏ నాయకుని వద్ద నుంచి ఫోన్ వస్తుందో అని భయభ్రాంతులౌతున్నారు.

**సన్నిధివీధిలో గందరగోళం:**

శ్రీకాళహస్తీశ్వరాలయానికి వచ్చే భక్తుల పరిస్థితి సన్నిధివీధిలో గందరగోళంగా మారుతుంది. వాస్తు రీత్యా ఈ ఆలయం అప్రదిక్షణ క్షేత్రం. కాబట్టి శాస్త్ర ప్రకారం బిక్షాల గాలిగోపురం నుంచి భక్తులు ప్రవేశించాలి. అయితే కొందరు అధికారుల తీరుతో దర్శనాలను నాల్గవగేటు నుంచి వస్తున్నారు. విఐపిలుకూడా ఇదే దారిలో వస్తున్నారు. దాంతో నాల్గవ గేటు వద్ద పరిస్థితి ఆగమ్యగోచరంగా మారుతుంది. ఇక్కడ ఓ వైపు బస్సులు, మరో వైపు విఐపిల వాహనాలతో కిట కిట లాడుతున్నాయి. ఇక ఆటోలు వ్యాపారాల కోసం ఇక్కడ తిష్టవేయటంతో పరిస్థితి ఆగమ్యగోచరంగా మారింది. మాస్టర్ ప్లాన్ అమలులో ఆలయానికి దక్షిణం వైపు ఉన్న స్థలాలనుసేకరిస్తామని అధికారులు చెబుతున్నారు.ఇది జరిగితే తప్ప ఇక్కడ ట్రాఫిక్ సమస్యకు పరిష్కారం ఉండదు.

## అంధకారంలో మండల కేంద్రం



పెళ్లకూరు, మే 24, ప్రభాతవార్త

మండల కేంద్రమైన పెళ్లకూరు గత 10 రోజులుగా సాయంకాలం 6:00 గంటలు అయితే రెండు గ్రామాల మధ్య ఉన్న జాతీయ రహదారి పరిసర ప్రాంతాలు, అండర్ బైపాస్ బ్రిడ్జి, రహదారికి ఇరువైపుల ఉన్న సర్వీస్ రోడ్లు అంధకారమై పోతున్నాయి. ఈ జాతీయ రహదారి రెండు గ్రామాల మధ్య ఉండడం మండల కేంద్రం కావడంతో ప్రజలు నిరంతరం రోడ్డుకి అటు ఇటు రాకపోకలు సాగిస్తుంటారు. అంతే కాకుండా చుట్టుపక్క గ్రామాల నుండి వచ్చే మహిళలు అపాచీ శ్రీ సిటీ వంటి కంపెనీలకు ఇక్కడి నుండే ప్రయాణాలు సాగించాలి. సుమారు పది రోజుల నుంచి విద్యుత్ లేక విద్యుత్తు దీపాలు వెలగకపోవడంతో ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. జాతీయ రహదారిపై కూడా లైట్లు వెలగకపోవడంతో చీకటిలోనే వాహన రాకపోకలు సాగుతున్నాయి. ఈ విధంగా విద్యుత్ దీపాలు లేక వాహనాలు రాకపోకలు సాగించడం అత్యంత ప్రమాదకరమని వాహనదారులు భయపడుతున్నారు. గత పది రోజులుగా విద్యుత్ దీపాలు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్న ఏ అధికారులు పట్టించుకున్న పాపాన పోలేదని ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు సమస్యపై దృష్టి సారించి పరిష్కరించాలని ప్రజలు, ప్రయాణికులు, వాహనదారులు కోరుతున్నారు.

### ఎన్‌సీసీ క్యాడెట్లకు

## పోక్సో చట్టంపై అవగాహన



తిరుపతి విద్య, మే 24 ప్రభాత వార్త

తిరుపతిలోని ఎన్‌సీసీ నగర్‌లో నిర్వహిస్తున్న వార్షిక శిక్షణా శిబిరం4 (ఏ టి సి ।జు)లో భాగంగా, 5 ఆంధ్ర గర్ల్స్ బెటాలియన్ ఎన్‌సీసీ ఆధ్వర్యంలో ప్రత్యేక న్యాయ అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా తిరుపతి అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ జి. సుజాత సుమారు 600 మంది బాలికా ఎన్‌సీసీ క్యాడెట్లను ఉద్దేశించి పోక్సో చట్టం (పి ఓ సి ఎస్ ఓ ఆక్ట్ , 2012) , న్యాయ అక్షరాస్యతపై ప్రేరణాత్మక ప్రసంగం చేశారు.సుజాత మాట్లాడుతూ, పిల్లలను లైంగిక వేధింపులు మరియు దోపిడీ నుండి రక్షి ంచేందుకు రూపొందించిన పోక్సో చట్టంలోని ముఖ్య నిబంధనలను సవివరంగా వివరించారు. బాధితులకు అందుబాటులో ఉన్న చట్టపరమైన హక్కులు, నేరాలను ఫిర్యాదు చేసే విధానం, వేగవంతమైన న్యాయ సహాయ వ్యవస్థల గురించి క్యాడెట్లకు అవగాహన కల్పించారు.అదనంగా, రాజ్యాంగ హక్కులు, న్యాయ సహాయం పొందే మార్గాలు, పౌర బాధ్యతల ప్రాముఖ్యతపై కూడా ఆమె మాట్లాడారు. సమాజంలో చైతన్యవంతమైన యువతే సానుకూల మార్పుకు ప్రధాన శక్తి అని పేర్కొంటూ, ఈ అవగాహనను కుటుంబాలు సమాజానికి తీసుకెళ్లాలని క్యాడెట్లను ప్రోత్సహించారు.కార్యక్రమం అనంతరం జరిగిన ప్రశ్నోత్తరాల సమావేశంలో క్యాడెట్లు చురుకుగా పాల్గొని, న్యాయపరమైన విధానాలు ,మహిళా భద్రతకు సంబంధించిన అనేక ప్రశ్నలు అడిగారు. సుజాత వాటికి స్పష్టమైన సమాధానాలు ఇచ్చారు.ఈ కార్యక్రమం క్యాడెట్లలో చట్టపరమైన అవగాహన పెంపొందించడంలో ఎంతో ఉపయోగకరంగా నిలిచిందని క్యాంప్ అధికారులు పేర్కొంటూ, సుజాతకు కృతజ్ఞతలు తెలిపారు.

## బీజేపీని ప్రత్యామ్నాయ శక్తిగా తీర్చిదిద్దాలి

### రాష్ట్ర సంఘటన మంత్రి మధుకర్



తిరుపతి,మే 24ప్రభాతవార్త:

బిజెపిని గ్రామ స్థాయి నుంచి బలోపేతం చేసి, వచ్చే ఎన్నికల నాటికి బిజెపి జెండా ఎగిరే స్థాయికి తీసుకెళ్లాలని బీజేపీ రాష్ట్ర సంఘటన మంత్రి మధుకర్ పార్టీ నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. జిల్లా పర్యటన ముగించుకుని తిరుపతి రైల్వే స్టేషన్‌కు చేరుకున్న ఆయన నంద్యాల వెళ్లే రైలులో బయలుదేరారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు గుండాల గోపీనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా వీడ్కోలు పలికారు. పథకాల ఫలితాలను క్షేత్రస్థాయిలో ప్రజలకు వివరించి, పార్టీని మరింత బలోపేతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర మాజీ కార్యవర్గ సభ్యులు గుండాల గోపీనాథ్ రెడ్డి, బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు సునీల్ రెడ్డి,ఉపాధ్యక్షుడు జి.పృధ్వీరెడ్డి, ప్రధాన కార్యదర్శి నాగోతు హరికృష్ణ ,నాయకులు అరుణ్ రాయల్ ,జల్లి మధుసూదన్,చంద్రప్ప, వరప్రసాద్, పార్థసారథి ,మస్తాన్ ,తొండమనాటి సుబ్రహ్మణ్యం రెడ్డి రామ్ కుమార్ ,మల్లారపు రవిప్రసాద్ ,పురుషోత్తం నాయుడు శరత్ తదితరులు పాల్గొన్నారు.

### నేడు సీఎం చంద్రబాబుచే

## స్మార్ట్ విలేజ్ సెంటర్ ప్రారంభం

కుప్పం ,ఏప్రిల్ 24 ప్రభాతవార్త

ఒక కుటుంబం ఒక పారిశ్రామికవేత్త కార్యక్రమంలో భాగంగా సోమవారం సీఎం చంద్రబాబు నాయుడు కుప్పం మండలం వెండుగంపల్లి లో ఏర్పాటు చేయనున్న రూ ట్యాగ్ స్మార్ట్ విలేజ్ సెంటర్ ను వర్చువల్ విధానంలో ప్రారంభించనున్నట్లు ఏపీఎఐసి డైరెక్టర్ ప్రేమ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమం పారిశ్రామిక రంగంలో మరో విప్లవంగా మారిపోతుందని ఆయన తెలిపారు .రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ వారి సహకారంతో ఈ రూ ట్యాగ్ స్మార్ట్ విలేజ్ సెంటర్ ను సీఎం చంద్రబాబు నాయుడు ప్రారంభిస్తారని ఆయన తెలిపారు.

### ఉపఖజానా కార్యాలయం చుట్టూ

## ఆక్రమణల పర్వం



తొట్టంబేడు,మే 24 ప్రభాతవార్త

శ్రీకాళహస్తి పిచ్చాటూరు మార్గంలోని రామచంద్రాపురం వద్ద తొట్టంబేడు ఉపఖజానా కార్యాలయం పక్కా భవనాలు నిర్మించారు.ఈ కార్యాలయానికి చుట్టూ ప్రహరి గోడ కూడా నిర్మించారు. అయితే గత ప్రభుత్వ హయాంలోనే కొందరు పలుకుబడి కల్గిన వారు నాయకుల మద్దతుతో ప్రహరి చుట్టూ చక్కగా దుకాణాల సముదాయాలను నిర్మించుకున్నారు. అయితేఆక్రమణ దారులు ఇష్టారాజ్యంగా ఆర్ అ ండ్‌బి రోడ్డును కూడ ఆక్రమించుకొని నిర్మాణాలు చేపడుతుంటే ఆ శాఖ ప్రేక్షక పాత్ర వహించటం చర్చనీయాంశంగా మారింది. ఉపఖజానా కార్యాలయం చుట్టూ ఆక్రమణలే కాకుండా ప్రహరి గోడ, గేటు పక్కనే ప్రహరి గోడ ఆధారంగా సిమెంటు ఇటుకలతో తాత్కాలిక రేకుల షెడ్డులు వెలుస్తుంటే సంబంధిత ఉపఖజానా అధికారులు కూడా కిమ్మన కుండా ఉన్నారంటే ఇందులో ఆంతర్యమేమిటని ప్రశ్నిస్తున్నారు.కార్యాలయానికి ఎదురుగా నిర్మాణ వ్యర్థాలు నిండి రాకపోకలకు అంతరాయంగా మారింది.

**కాపాడాల్సిన వారే మౌనం వహించటమేమిటి?**

ప్రభుత్వ ఆస్తులను కాపాడాల్సిన రెవెన్యూ అధికారులు ఆక్రమణలు యథేచ్ఛగా జరిగిపోతున్నాయనే విమర్శలు,ఆరోపణలువెలువెత్తుతున్నాపట్టించుకోకపోగా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహారిస్తుంటడంతో ఇందులో అంతర్యమేమిటనే విమర్శలు చోటు చేసుకున్నాయి. పరిస్థితి ఇలాగే కొనసాగితే ఆక్రమణ దారులు రెవెన్యూ కార్యాలయాన్ని అక్రమించుకున్నా పట్టించుకోరేమో? అనే విమర్శలు వెలువెత్తుతున్నాయి. ఇక ఉపఖజానా కార్యాలయం ఎదురుగా చుట్టూ ఆక్రమణలు సాగుతున్నా పట్టించుకునే దిక్కులేదు. మరి ఉపఖజానా అధికారులకు ఇబ్బందులేమిటో అంతుపట్టకుంది.తొట్టంబేడు మండలంలో ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ సంబంధించి పట్టించుకోకపోవటంలో అడ్డంకులేమిటో అధికారులకే ఎరుక.

## సిఎం హితోపదేశం నచ్చదా!?

### - ఇక చెప్పడం ఉండదు...చేతలేనంటూ చంద్రబాబు సంచలన వ్యాఖ్యలు



***ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్ని సార్లు చెప్పినా, హెచ్చరికలు చేసినా ఉమ్మడి చిత్తూరు జిల్లాలో కొందరు ఎమ్మెల్యేలు పట్టించుకోవడం లేదు. 2029 ఎన్నికల్లో తిరిగి అధికారంలోకి రావాలంటే ప్రజల మధ్య ఉండాలని, వారి విశ్వాసం పొందాలని... ప్రభుత్వం ఎంత బాగా పనిచేసినా.. క్షేత్రస్థాయిలో ఎమ్మెల్యేల పనితీరు సరిగా లేకుంటే ఫలితం ఉండదని ఇటీవల తేల్చిచెప్పేయడం జరిగింది. సిఎం చంద్రబాబు రెండేళ్ళపాలనలోనే గట్టిగా హితోపదేశం చేస్తున్నా సొంత జిల్లాలో కొందరు ఎమ్మెల్యేల్లో రాని మార్పుపై ఆయన ఇప్పటికే అసహనం వ్యక్తం చేయడం విశేషం.***

ప్రభాతవార్త-తిరుపతి:

ఉమ్మడి చిత్తూరు జిల్లాలో సగం మంది కూటమి ఎమ్మెల్యేలు ప్రజలకు అందుబాటులో ఉండటం లేదని, కొందరు చిక్కరు, దొరకరు అన్నట్టు వ్యవహరిస్తున్నారని పార్టీ కార్యకర్తలే వ్యాఖ్యానిస్తున్నారు. కొన్ని నియోజక వర్గాలలో ఎమ్మెల్యేల పిఎ ల కనుసన్నల్లో పాలన కొనసాగుతున్నదని అంటున్నారు. ఎమ్మెల్యేలు అందుబాటులో లేక పోవడంతో రెండేళ్లుగా పదే పదే ఎమ్మెల్యేల పనితీరు మార్చుకోమని చెబుతూ వస్తున్నా ,ఇక చెప్పడం ఉండదని.. చేతలే ఉంటాయని.. మాట వినని ఎమ్మెల్యేలను పార్టీ మోయదని చంద్రబాబు స్పష్టం సంకేతాలు దేనికి నిదర్శనమనేది హాట్‌టాపిక్‌గా మారింది.

రెవెన్యూ కార్యాలయాలు, పోలీస్ స్టేషన్లలో లంచం ఇస్తే తప్ప పనులు కావడం లేదని కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇంకా కొన్ని కార్యాలయాలలో ఇప్పటికీ వైసిపి నేతల హవా కొనసాగుతోందని బహిరంగంగానే అంటున్నారు.

ఈ నెల 20 వ తేదీ కుప్పం వచ్చిన చంద్రబాబుకు జిల్లా పరిస్థితులు వివరించాలని కొందరు ప్రయత్నించినా సమయం చాలక వీలు పడలేదని తెలిసింది. ఉమ్మడి జిల్లాలో 11 మంది టిడిపి ఒక జనసేన ఎమ్మెల్యే ఉన్నారు. వీరిలో సగం మంది బెంగళూరు, చెన్నై, బెంగళూరులో స్వొంత వ్యాపారాలు చూసుకుంటున్నారనే విమర్శలు బలంగా ఉన్నాయి. కొందరు తమ అనుచరుల ద్వారా ఇసుక,, గ్రావెల్, గ్రానైట్ అక్రమ రవాణా చేయిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఎమ్మెల్యేల తీరు పైన వస్తున్న ఫీడ్ బ్యాక్ కు అనుగుణంగా చర్యలకు సమాయత్తం అవుతున్నారు. ఈ క్రమంలోనే నాలుగురోజులు మొదలయ్యే మహానాడు వేదిక ద్వారా పార్టీకి దిశా నిర్దేశం చేయనున్నారు. తమిళనాడు, కేరళ, పశ్చిమ బెంగాల్లో ఇటీవలి ఎన్నికల్లో అధికార పార్టీలు ఓటమి పాలయ్యాయని కూడా టెలికాన్ఫరెన్స్‌లో ఎమ్మెల్యేలకు వివరించడం మరో కొసమెరుపు. సిఎం బాబు దిశా నిర్దేశం

అధికార పార్టీ నేతల అరాచకాలను ప్రజలు జీర్ణించుకోలేకపోతున్నారనేది సమాచారం. అర్థం చేసుకుని మన పనితీరును చక్కదిద్దుకుంటే 2029 ఎన్నికల్లో మన గెలుపును ఎవ్వరూ ఆపలేరని తేల్చిచెప్పారు. పార్టీ లైన్ దాటి పనిచేసే వారు తమను తాము సరిదిద్దుకోవడానికి ఇదే సరైన సమయమన్నారు. తర్వాత బాధపడి ప్రయోజనం ఉండదని.. అలాంటి వారిని ఉపేక్షి ంచే ప్రశ్నే లేదన్నారు. తప్పు చేసినా మిమ్మల్ని మోస్తానని మాత్రం అనుకోవద్దని స్పష్టం చేయడం ఎవరికి దేనికి సంకేతమనేది మరో నాలుగురోజుల్లో తేలిపోనుంది.

# వేసవి తీవ్రత దృష్ట్యా టీచర్ల శిక్షణ వాయిదా

## - ఎస్టీయు డిమాండ్

చిత్తూరు, మే 24 ప్రభాతవార్త:

రాష్ట్రంలో తీవ్ర ఎండలు, అధిక ఉష్ణోగ్రతల నేపధ్యంలో విద్యాశాఖ టీచర్లకు నిర్వహించ తలపెట్టిన శిక్షణా తరగతులను వాయిదా వేసుకోవాలని జిల్లా ఎస్టీయు నాయకులు మదన్‌మోహన్‌రెడ్డి, ఇలియాజ్‌లు ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో 45 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయని, ఈ పరిస్థితుల్లో శిక్షణా తరగతులు నిర్వహిస్తే ఉపాధ్యాయులపై ప్రతికూల ప్రభావం చూపే అవకాశం వుంటుందని ఆందోళన వ్యక్తం చేశారు. వృద్ధ, మహిళా ఉపాధ్యాయులు, ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న టీచర్లు మరింత ఇబ్బంది పడే అవకాశం వుందన్నారు. అలాగే పంచాయతీరాజ్ యాజమాన్యంలో పని చేస్తున్న వివిధ రకాల ఉపాధ్యాయ కేడర్ పోస్టులను లోకల్ క్యాడర్లుగా గుర్తించాలని, ఇలా చేయడంతో ఉమ్మడ సర్వీసు నిబంధనలు అమల్లోకి వస్తాయన్నారు. ఎక్కువ మంది ఉపాధ్యాయులకు జూనియర్, డైట్, బిఇడి, డిగ్రీ కళాశాల లెక్చరర్లుగా పదోన్నతులు లభిస్తాయన్నారు. అలాగే హైస్కూల్ ప్లస్ పాఠశాలల్లో ఖాళీగా వున్న పోస్టులను పదోన్నతుల ద్వారా సత్వరం భర్తీ చేయాలని, ఉన్నత పాఠశాలల్లో ఖాళీగా వున్న స్కూల్ అసిస్టెంట్ పోస్టులను పదోన్నతుల ద్వారా భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. అలాగే నీతి ఆయోగ్ సిఫార్సుల మేరకు విద్యార్థుల అభ్యసనా సామర్థ్యాలు పెంచడానికి డ్రాప్ అవుట్లు తగ్గించడానికి, ప్రభుత్వ పాఠశాలల బలోపేతంకు రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ సత్వరం కార్యాచరణ సిద్ధం చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ఏకోపాధ్యాయ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచుకోనెందుకు వీలుగా కనీసం మూడు సంవత్సరాల గడువు కేటాయించాలని, గత ఏడాది కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన విద్యా విధానం ప్రకారం మంజూరు చేసిన మోడల్ ప్రాథమిక పాఠశాలలకు మౌళిక వసతులు కల్పించాలని, విద్యార్థుల సంఖ్య పెంచుకోవడానికి కనీసం మూడు సంవత్సరాల వ్యవధి ఇవ్వాలని, అప్పటి వరకు పాఠశాలలో రేషనలైజేషన్ ప్రక్రియ నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు. అలాగే గత విద్యాసంవత్సరంలో విద్యాశాఖ ప్రవేశపెట్టిన మూల్యాంకన పుస్తకాల విధానం వల్ల ఎక్కువ సమయం వృధా అవుతున్న దృష్ట్యా టీచర్లకు బోధనా సమయం తగ్గిపోతుందని, మూల్యంకన పుస్తకాల విధానం రద్దు చేసి గతంలో నిర్వహించిన విధంగా విద్యార్థులకు పరీక్షలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. అలాగే సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర పథకం కింద పాఠశాల విద్యార్థులకు ఇచ్చే కిట్లను పాఠశాల ప్రారంభించే జూన్ 12 నాటికి సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ఈ విద్యాసంవత్సరం విద్యా కిట్లలో అదనంగా అట్లాస్, సైన్స్ రికార్డ్ పుస్తకాలు వుండేలా చర్యలు తీసుకోవాలన్నారు.

## ఘనంగా పూర్వవిద్యార్థుల ఆత్మీయసమ్మేళనం

పెద్దపంజాణి, మే 24 ప్రభాతవార్త:




మండలంలోని రాయలపేట గ్రామంలోని జెడ్పీహైస్కూల్ పూర్వవిద్యార్థులు ఆత్మీయసమ్మేళనాన్ని ఆధివారం ఘనంగా నిర్వహించారు.పాతికేళ్ళతరువాత పూర్వవిద్యార్థులు అందరూ కలసి ఓ చోటచేరారు.ఈ సందర్బంగా పాఠశాలలో తాముగడిపిన మదురజ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు.ఈ సందర్బంగా పూర్వవిద్యార్థులు తమ జీవితస్థితిగతులు, తమ కుటుంబాల పరిస్థితి తదితరాలగురించి స్నేహితులతో చర్చించుకున్నారు.కాగా పాఠశాల అభివృద్దికి తమవంతు సహకారం అందించాలని పూర్వవిద్యార్థులు నిర్ణయించారు.ఈ సందర్బంగా తమకువిద్యాబుద్దులు నేర్పిన గురువులను ఘనంగా సత్కరించారు.ఈ సందర్బంగా సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతో అలరించాయి. స్నేహితులందరూ కలసి సహబంతిబోజానాలుచేశారు.ఈ ఆత్మీయసమ్మేళనం తమజీవితంలో మరపురాని సంఘటనగా నిలిచిపోతుందని పూర్వవిద్యార్థులు పేర్కొన్నారు.

## ఘనంగా సైదానీమా బీబీసాహెబ్ గందమహోత్సవం



పెద్దపంజాణి, మే 24 ప్రభాతవార్త:

మండలంలోని రాయలపేట గ్రామంలో వెలసిఉన్న సైదానీమా బీబీసాహెబ్‌వారి ఉరుస్సు ఉత్సవాలు ఘనంగాజరిగాయి.శనివారంరాత్రి గందమహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ గందమహోత్సవ కార్యక్రమానికి మండల వైకాపా కన్వీనర్ బాగారెడ్డి,రాష్ట్ర సంయుక్తకార్యదర్శి సుహేబ్,వైస్‌ఎంపిపి జి.డిబాబు,మండల మేధావుల సంఘం అధ్యక్షుడు గురునాథ్ రెడ్డి స్థానికనేతలు హాజరయ్యారు.దర్గా కమిటీసభ్యుల ఆధ్వర్యంలో ప్రత్యేకపూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కడప పెద్దదర్గా పీఠాధిపతి ఆరీఫుల్లా హుస్సేనీ హజరై ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.కార్యక్రమంలో దర్గా కమిటీ సభ్యులు మదనపల్లి బావాజాన్,బాబ్జీ,దర్గా ముజావర్ సైదాలీమా,తదితలు పాల్గొన్నారు.

## ఆపదలో ఉన్న వారికి ముఖ్యమంత్రి సహాయనిధి గొప్ప వరం

ముక్కా రూపానందరెడ్డి



రైల్వేకోడూరు రూరల్, మే 24 ప్రభాతవార్త

రైల్వేకోడూరు నియోజకవర్గంలోని నిరుపేద, అనారోగ్య బాధితులకు ముఖ్యమంత్రి సహాయనిధి గొప్ప వరం లాంటిదని రైల్వేకోడూరు టిడిపి ఇన్చార్జ్ ముక్కా రూపానంద రెడ్డి అన్నారు. ఆదివారం రైల్వే కోడూరు మండలంలోని అనంతరాజుపేట, కోడూరు పట్టణం తదితర ప్రాంతాలలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను బాధితులకు ఇంటి వద్దకే వెళ్లి అందజేశారు. ఎంతోమంది అనారోగ్యంగా ఉన్నవారు, ఆర్థిక విధానాన్ని దృష్టిలో ఉంచుకొని ముఖ్యమంత్రి అందజేస్తున్న చెక్కులను బాధితులకు అందజేయడంలో ఆత్మసంతృప్తి ఉందని తాను ఇంచార్జ్ బాధ్యతను తీసుకున్న అప్పటినుండి బాధితులకు పార్టీలకు అతీతంగా అందజేయడం జరుగుతుందని అన్నారు. రైల్వేకోడూరు నియోజకవర్గంలో ఇప్పటికే ఎన్నో వందలాదిమందికి ముఖ్యమంత్రి సహాయ నిధిని అందజేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు తల్లెం రమణారెడ్డి, గడికోట సుబ్బరాయుడు, మాధవరం పోడు చంద్రశేఖర్ రాజు, పటాన్ మోల, పోకలమని, భుజంగేశ్వర స్వామి చైర్మన్ ఉంగరాల సురేంద్ర కుమార్, ఆకేపాటి సుకుమార్ రెడ్డి, కొప్పరపు అరవింద్, మద్దిన గిరి తదితరులు రూపనంద రెడ్డి వెంట ఉన్నారు.

## నిత్యఅన్నదానంకు రూ. లక్ష విరాళం

కాణిపాకం, మే 24 ప్రభాతవార్త:



కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానంలో అమలు జరుగుతున్న శాశ్వత నిత్య అన్నదాన పథకానికి ఓ భక్తుడు ఆదివారం రూ.1 లక్ష విరాళంగా అందజేశాడు. తిరుపతికి చెందిన పోటూరి లోనిక అనే భక్తురాలు ఈ పథకానికి రూ.1 లక్ష విరాళంగా అందజేశారు. ఈ మొత్తంను దాత కుటుంబ సభ్యులతో కలిసి ఆలయ సూపరిటెండెంట్ కోదండపాణికి అందజేశారు. దాతలకు స్వామి వారి ప్రత్యేక దర్శనం కల్పించి తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో టెంపుల్ ఇన్స్‌పెక్టర్ బాలాజీనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి ఆపరేషన్లకు 52మంది ఎంపిక

కుప్పం, మే 24 ప్రభాతవార్త



సాయిమాతా సేవా ట్రస్ట్ అధ్వర్యంలో బెంగళూరు శంకర కంటి ఆస్పత్రి వారిచే ఆదివారం కుప్పంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరంకు విశేష స్పందన లభించింది. సుమారు 220మంది కంటి సమస్యతో బాధపడుతున్న వారు శిబిరంకు హాజరయ్యారు. వారికి కంటి వైద్యులు పరీక్షలు నిర్వహించి 52మందిని ఉచిత ఆపరేషన్లకు ఎంపిక చేశారు. కార్యక్రమంలో ఆస్పత్రి సిబ్బంది అవినాష్ పాల్గొన్నారు.

## ఏనుగుల సంచారం.. ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

రామకుప్పం,మే 24 ప్రభాతవార్త

మండలంలోని 89 పెద్దూరు పరిసర ప్రాంతాల్లో జంట ఏనుగులు సంచరిస్తున్నాయని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అటవీ అధికారులు సూచించారు. జంట ఏనుగులు ముసలి మడుగు చెరువు వద్ద ఉన్నాయన్నారు. రాత్రిపూట రైతులు ఎవరూ పంట పొలాల వద్దకు వెళ్లరాదని హెచ్చరించారు. ఏనుగుల దగ్గర వెళ్లడం,రెచ్చగొట్టడం చేయరాదన్నారు. ఏనుగుల సంచారంపై తమకు సమాచారం అందించాలని కోరారు.

## వార్డుల్లో ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమం

కుప్పం, మే 24 ప్రభాతవార్త




సిఎం చంద్రబాబునాయుడు ఆదేశాలతో కుప్పం మున్సిపల్ పరిధి 19వ వార్డులో ఆపరేషన్ క్లీన్‌స్వీప్ కార్యక్రమంను ఆదివారం నిర్వహించారు. ఈసందర్బంగా కౌన్సిలర్ జిమ్‌దాము, కమీషనర్ శ్రీనివాసరావు ఇంటింటికి వెళ్లి ప్రజలకు అవగాహన కల్పించారు. ఇళ్ల పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో రెస్కో డైరెక్టర్ శివతేవర్, కార్పోరేషన్ డైరెక్టర్ వేణుగోపాల్, విశ్రాంత ఎంపిడిఓ వెంకటప్ప తదితరులు పాల్గొన్నారు.

## శ్రీతిరుపతి గంగమ్మ ఆలయంలో మరుపూజ

కుప్పం, మే 24 ప్రభాతవార్త

కుప్పం గ్రామదేవత శ్రీ తిరుపతి గంగమ్మ ఆలయంలో ఆదివారం నాడు మరుపూజను ఘనంగా నిర్వహించారు. ఈసందర్బంగా శ్రీ తిరుపతి గంగమ్మ, శ్రీ ముత్తుమారెమ్మ అమ్మవార్లకు, కొడిమానుకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ బిఎంకె రవిచంద్రబాబు, కడ సభ్యుడు రాజ్‌కుమార్,కమిటీసభ్యులు, అర్చకులు సోమశేఖర శాస్త్రి, పూజారి షణ్ముగం, పూజారుల బృందం పాల్గొన్నారు.

## అక్రమ వసూళ్లకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటాం డి.ఎస్.పి

వి.కోట, మే 24 ప్రభాతవార్త:



ఇటీవల జరిగిన పాత్రికేయుడు జగన్మోహన్ రెడ్డి హత్య కేసు విచారణలో భాగంగా వి.కోటలో కొంతమంది పోలీసుల పేర్లు చెప్పి వసూళ్లకు పాల్పడుతున్నారని ,బెదిరించి అక్రమ సంపాదన చేస్తున్నారని విచారణలో తేలిందని ఆదివారం సాయంత్రం వి.కోట పోలీస్ స్టేషన్లో జరిగిన పాత్రికేయ సమావేశంలో పలమనేరు డిఎస్పి ప్రభాకర్ ,వి.కోట సిఐ సోమశేఖర్ రెడ్డి తెలిపారు.ఈ విధంగా హత్య కేసులో నిందితుడుగా ఉన్న శ్రీనివాసులు మరియు బాస్ గణపతి, ముల బాగిలు శివ అనువారు దాసర్లపల్లి కి చెందిన ఓ వ్యక్తి వద్ద అక్రమ వసూళ్లకు పాల్పడ్డారని బాధితులు ఫిర్యాదు చేయడంతో ఈ సంఘటన వెలుగు చూసిందని తెలిపారు.జగన్మోహన్ రెడ్డి హత్య కేసులో నిందితుడుగా ఉన్న శ్రీనివాసులు లాంటి వ్యక్తులు వి.కోటలో చాలామంది ఉన్నారని ఇలాంటి వారిని నమ్మొద్దని ఎవరైనా బెదిరింపులకు పాల్పడితే పోలీసులకు ఫిర్యాదు చేయాలని తెలిపారు.అక్రమ వసూళ్లకు బెదిరింపులకు పాల్పడే వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్థానిక సీఐ సోమశేఖర్ రెడ్డి తెలిపారు.

## గిరిజనుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

పెద్దపంజాణి, మే 24 ప్రభాతవార్త:



మండలంలోని కోగిలేరు పంచాయతీ కోగిలేరు ఎస్టీ కాలనీలోఉన్న గిరిజనుల సమస్యలను పరిష్కరించాలని జిల్లాదళితనాయకుడు,సామాజిక సేవాకర్త చిన్నా డిమాండ్‌చేశారు.ఆదివారం గ్రామంలో పర్యటించారు.గ్రామంలో ఎక్కడిసమస్యలు అక్కడే ఉన్నాయని అధికారులు పరష్కరించలేదని పేర్కొన్నారు.గ్రామంలో వీదిలైట్లులేవని అటవీసమీప ప్రాంతంలో ఉండటంతో తరచూ విషసర్పాలు, అడవిజంతువులు గ్రామంలో ప్రవేశిస్తూఉంటాయని ఆయనపేర్కొన్నారు.ఉన్నతాధికారులు స్పందించి కాలనీలో సమస్యలను పరిష్కరించాలని ఆయనపేర్కొన్నారు.అనంతరం కాలనీవాసులకు తనవంతుగా ఉచితంగా నిత్యావసర సరుకులు,బట్టలు పంపిణీచేశారు.

# చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు పలమనేరు, కుప్పం,

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

గుడిపాల, మే 24 ప్రభాతవార్త:




మండల పరిధిలోని ఎన్‌ఆర్‌పేట జడ్పీ ఉన్నత పాఠశాలలో 1996-97 విద్యాసంవత్సరంలో విద్యనభ్యసించిన పూర్వ విద్యార్థులు ఆదివారం పాఠశాల ఆవరణలో కలిశారు. ఈ సందర్భంగా ఒకరితో ఒకరు ముచ్చటిస్తూ విద్యార్థి దశలో పాఠశాలలో జరిగిన మధురమైన సంఘటనలను గుర్తు చేసుకున్నారు. అనంతరం పాఠశాలలో తాము చదువు నేర్చుకున్న ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ సందర్భంగా పాఠశాల పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ 30 సంవత్సరాల తరువాత తాము చదువుకున్న పాఠశాలలో అందరు ఒకటిగా కలవడం ఆనందంగా వుందన్నారు. తాము విద్యనభ్యసించిన జడ్పీ ఉన్నత పాఠశాలకు ఒక లక్ష రూపాయల విలువైన క్రీడా పరికరాలను విరాళంగా అందించినట్లు పూర్వ విద్యార్థులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్మాస్టర్ దుర్వాసులు, విశ్రాంత ఉపాధ్యాయులు బొడెబ్బనా యుడు, చిన్నతంబి,కృష్ణమనాయుడు, కన్నయ్యనాయుడు, రాజారెడ్డి, శకుంతల, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## పెనుమూరు పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన డిఎస్పీ

చిత్తూరు, మే 24 ప్రభాతవార్త:



పెనుమూరు పోలీస్ స్టేషన్‌ను ఆదివారం చిత్తూరు డిఎస్పీ వెంకటనారాయణ అకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డిఎస్పీ వెంకట నారాయణ పోలీస్ స్టేషన్‌లోని పలు రికార్డులు, పెండింగ్ కేసులను పరిశీలించారు. అనంతరం పోలీస్ స్టేషన్ సిబ్బందితో డిఎస్పీ మాట్లాడుతూ వారి బాధ్యతలను వివరించి ప్రజలతో ఎలా మెలగాలి అనే విషయాలను వివరించారు. అలాగే సిసి కెమెరాల పర్యవేక్షణ బలోపేతం చేసి అనుమానాస్పద వ్యక్తులపై నిఘా వుంచాలన్నారు. అలాగే ప్రజలతో స్నేహపూర్వకంగా వ్యవహరించి, పోలీసులపై విశ్వాసం పెంచే విధంగా పని చేయాలని సిబ్బందికి సూచించారు. అలాగే మహిళలపై జరుగుతున్న నేరాలు, సైబర్ నేరాలపై ప్రజల్లో అవగాహన పెంచడానికి సదస్సులు నిర్వహించి చైతన్య పరచాలన్నారు. అలాగే స్టేషన్‌కు వచ్చే ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, ఫిర్యాదుదారుల సమస్యలను ఓర్పుతో విని న్యాయమైన పరిష్కారం చేయలన్నారు. పెండింగ్‌లో వున్న కేసులను త్వరితంగా పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని ఎస్ఐ శ్రీనివాసులును డిఎస్పీ ఆదేశించారు. ఈ క్యార్యక్రమంలో పెనుమూరు ఎస్ఐ శ్రీనివాసులు, స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేడు పోలీస్ ప్రజా సమస్యల పరిష్కార వేదిక

చిత్తూరుహెల్త్, మే 24 ప్రభాతవార్త:

ప్రజా సమస్యలను పరిష్కరించడానికి జిల్లా పాత పోలీసు కార్యాలయంలో సోమవారం ఉదయం 10.30 గంటల నుండి పోలీసు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎస్పీ తుషార్ డూడి ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంకు హాజరయ్యే ప్రజలు తమ సమస్యలను పోలీసు అధికారుల దృష్టికి తీసుకువస్తే వాటిని పరిశీలించి సత్వరం పరిష్కరించడానికి పోలీసు అధికారులు చర్యలు తీసుకుంటారన్నారు.

## బిఆర్‌డి ఆస్పత్రిలో రోబోటిక్ మోకాలిమార్పిడి శస్త్ర చికిత్స

- ఛైర్మన్ డా॥ బిఆర్ సురేష్‌బాబు



కుప్పం, మే 24 ప్రభాతవార

స్థానిక బిఆర్‌డి మల్టీ స్పెషాలిటీ ఆసపత్రిలో రోబోటిక్ టెక్నాలజీతో మోకాలి మార్పిడి శస్త్ర చికిత్సను విజయవంతంగా నిర్వహించినట్లు ఆస్పత్రి ఛైర్మన్ డా॥ బిఆర్ సురేష్‌బాబు తెలిపారు. కుప్పం పట్టణంకు చెందిన విజయలక్ష్మి (58) అనే మహిళకు ఈ శస్త్ర చికిత్స నిర్వహించినట్లు చెప్పారు. అలాగే కుప్పం మండలం బిడి చేన్లుకు చెందిన కుప్పుస్వామి (65)కు మోకాలి మార్పిడి చికిత్స, కెజిఎఫ్‌కు చెందిన సౌందర్‌రాజ్ (53)లకు తుంటి మార్పిడి చికిత్సలను ఒకేరోజు విజయవంతంగా నిర్వహించామన్నారు. దేశంలో ప్రస్తుతం ఎముకలు, కీళ్ల సమస్యలు పెరుగుతున్నాయన్నారు. దీనికితోడు ప్రజలు రోడ్డు ప్రమాదాలు, క్రీడల్లో గాయపడుతున్నారన్నారు. కొత్త టెక్నాలజీ రావడంతో శస్త్ర చికిత్సలు సులువుగా ఖచ్చితత్వంతో నిర్వహించడం జరుగుతోందన్నారు. రోబోటిక్ మోకాలి మార్పిడి శస్త్ర చికిత్స ద్వారా త్వరగా కోలుకోవచ్చన్నారు. అతితక్కువ ధరకే తమ ఆస్పత్రిలో మోకాలి మార్పిడి చికిత్సలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో సీనియర్ ఆర్థో సర్జన్ లోకేష్ గౌడ, రోబోటిక్ సర్జన్ డాక్టర్ సతీష్ బృందం, అనస్తీషియా డాక్టర్ సిద్దేశ్వర్, ఒటి టెక్నీషియన్లు ధనశేఖర్, చంద్రశేఖర్, దివాకర్, కార్తీక్, మనోహర్, శ్వేత పాల్గొన్నారు.

## సామాజిక న్యాయం, ధార్మిక సేవల స్ఫూర్తి ప్రదాత పూతలపట్టు జగదీశ్వర్ రెడ్డి



పూతలపట్టు, మే 24, ప్రభాతవార్త

పూతలపట్టు మండలం పేరులోనే మాటల్లో కాకుండా చేతల్లో మానవత్వాన్ని చూపించే ప్రజా సేవకుడు జగదీశ్వర్ రెడ్డి. ధర్మం, సేవ అనే రెండు పదాలకు నిలువెత్తు రూపంగా నియోజకవర్గ ప్రజల గుండెల్లో స్థానం సంపాదించుకున్న ఆదర్శమూర్తి ఆయన. కుల, మత, ప్రాంత బేధాలకు అతీతంగా సామాజిక న్యాయం కోసం నిత్యం పాటుపడే వ్యక్తిగా జగదీశ్వర్ రెడ్డి పేరుంది. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి, వారి ఆత్మ గౌరవాన్ని కాపాడటానికి ఆయన చేస్తున్న కృషి అనిర్వచనీయం.

### - ఆపద్బాంధవుడు ప్రజల మనిషి

తనను నమ్ముకున్న వారికి నేనున్నాను అనే భరోసా ఇవ్వడం ఆయన నైజం. కష్టం అని వచ్చిన వారిని వట్టి చేతులతో పంపే అలవాటు ఆయనకు లేదు. ఆర్థిక సాయం కావాలన్నా, అన్యాయంపై పోరాటం కావాలన్నా ముందుండి నడిపిస్తారు. ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకునే ఈ గుణమే ఆయనకు ఆత్మీయ ధర్మదాత అనే పేరు తెచ్చిపెట్టింది.

### దేవాలయాల నిర్మాణానికి సైతం తన వంతు ఆర్థిక సహాయం

శిథిలావస్థకు చేరి పూజా పునస్కారాలకు నోచుకోని ఎన్నో పురాతన దేవాలయాలకు జగదీశ్వర్ రెడ్డి చొరవతో పూర్వవైభవం వచ్చింది. కేవలం పునరుద్ధరణతో ఆగకుండా, అవసరమైన చోట కొత్తగా దేవాలయాల నిర్మాణానికి సైతం తన వంతు ఆర్థిక సహాయం అందించడం ఆయన ప్రత్యేక శైలి. దేవాలయం అంటే మన సంస్కృతికి, సంప్రదాయానికి, గ్రామైక్యతకు ప్రతీక" అని ఆయన బలంగా విశ్వసిస్తారు. ఆయన సహకారంతో పునర్జీవం పోసుకున్న ఆలయాలు పూతలపట్టు ప్రాంత సాంస్కృతిక వారసత్వానికి నిదర్శనంగా నిలుస్తున్నాయి. అన్యాయం, అక్రమాలను ఎదిరించడంలో ఆయన చూపే తెగువ, ప్రజా సమస్యల పరిష్కారంలో చూపే పట్టుదల చూసి స్థానికులు ఆయనను అభిమానంగా పూతలపట్టు పులి అని పిలుచుకుంటారు. పదవులు, అధికారాల కోసం కాకుండా ప్రజాసేవే పరమావధిగా పనిచేసే జగదీశ్వర్ రెడ్డి నేటి రాజకీయ నాయకులకు, యువతకు స్ఫూర్తిదాయకం.

# కుప్పంలో 130 ఆలయాలకు 31.35కోట్ల నిధులు

## - టిటిడి బోర్డు సభ్యుడు వైద్యం శాంతారాం



కుప్పం, మే 24 ప్రభాతవార్త

సిఎం చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు కుప్పం నియోజకవర్గంలో ఉన్న 130 గ్రామదేవతల ఆలయాలకు తిరుమల తిరుపతి దేవస్థానం (టిటిడి) శ్రీవాణి ట్రస్ట్ ద్వారా 31.35కోట్ల నిధులు మంజూరైనట్లు టిటిడి బోర్డు సభ్యుడు వైద్యం శాంతారాం తెలిపారు. ఒక్కో ఆలయంకు పదినుంచి పాతిక లక్షల దాకా నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఆలయాల నిర్మాణ పనులకు సంబంధించి ఇప్పటికే దేవదాయ శాఖ టెండర్లు పిలవడం జరిగిందన్నారు. ప్రభుత్వవిప్ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, ఆర్టీసీ వైస్‌ఛైర్మన్ పిఎస్ మునిరత్నం, పికెఎం ఉడా ఛైర్మన్ డాక్టర్ బిఆర్ సురేష్‌బాబు సూచనల మేరకు గ్రామాల్లో ఆలయాల నిర్మాణం త్వరితగతిన ప్రారంభించేలా చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. నిధులు ఇచ్చి సహకరించిన టిటిడి ఛైర్మన్ బిఆర్ నాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు. కుప్పం నియోజకవర్గంలో ఉన్న గ్రామీణ ప్రాంతాల నాయకులు ఆలయాల నిర్మాణ పనులు త్వరగా ప్రారంభించేలా చొరవ చూపాలని కోరారు.

## అగ్నిగుండ మహోత్సవానికి రండి



శ్రీకాళహస్తి,మే 24 ప్రభాతవార్త

శ్రీకాళహస్తి మండలం ముచ్చివోలు గ్రామంలో వెలసిన రుక్మిణి సమేత పాండురంగస్వామి ఆలయ 66వ వార్షికోత్సవాలనుఈ ఏడాది ఘనంగా నిర్వహించుటకు ఏర్పాట్లు చేస్తున్నామని ఈ ఉత్సవాలకు హాజరు కావాలని గ్రామపెద్దలు, యువకులు ఆదివారం మాజీ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులకు ఆహ్వాన పత్రికను అందించారు. ముచ్చివోలు గ్రామంలో పాండురంగ స్వామి ఉత్సవాలను తిరునాళ్ళుగా నిర్వహించటం ఆనవాయితి.ఈ నేపథ్యంలో ఉత్సవాల్లో అగ్నిగుండ ప్రవేశ మహోత్సవం ఎంతో కీలకమైనది. ఈ కార్యక్రమాలకు హాజరు కావాలని శ్రీనివాసులుకు ఆహ్వానించారు.

## లక్ష్మీనారాయణ సేవలు ఆపారం



శ్రీకాళహస్తి,మే 24 ప్రభాతవార్త

తిరుపతి జిల్లా డెంటల్ డాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడుగా ఎంపికైన శ్రీకాళహస్తికి చెందిన సీనియర్ డాక్టర్ లక్ష్మీనారాయణను ఆదివారం యువకులు సత్కరించారు.ఈ సందర్భంగా మాజీ శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు సారధ్యంలో ఆయనకు సత్కరించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ డాక్టర్ వృత్తిలో ఉంటూ సామాజిక కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ తమ అపార సేవలను అందిస్తున్నారని ప్రసంశించారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో సుపరిచయస్తులైన డాక్టర్ లక్ష్మీనారాయణ రోటరీ క్లబ్ ద్వారా సామాజిక సేవలందించారన్నారు.అలాగే చెస్ అసోసియేషన్‌లో సభ్యులుగా ఉంటూ యువతకు మార్గదర్శకులుగా సహాయకులుగా తమ వంతు సేవలందిస్తున్నారన్నారు. ఆయన సేవలను గుర్తించిన జిల్లా అసోసియేషన్ అధ్యక్షులుగా ఎంపిక చేయటం హర్షణీయమన్నారు.ఈ సందర్భంగా డాక్టర్‌దంపతులను దుశ్శాలువతో సత్కరించి పూల మాలలతోముంచెత్తారు. ఆయన సారధ్యంలో డాక్టర్ల సమస్యలనుపరిష్కరించాలన్నారు.ఈ కార్యక్రమాల్లో అంజూరు తారక శ్రీనివాసులుతో పాటు ఉపాధ్యాయ సంఘ నాయకుడు బాలిశెట్టి మురళికృష్ణ, శ్రీవారి సురేష్, ఉత్తరాది శరవణకుమార్, కంఠా ఉదయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులకు వితరణ

శ్రీకాళహస్తి,మే 24 ప్రబాతవార్త



శ్రీకాళహస్తిలోని వికలాంగులకు సేవా కార్యక్రమాలను అందిస్తున్న హెలింగ్ హ్యాండ్స్ నిర్వాహాకులు పేద ముస్లింలకు కూడా సహాయ కార్యక్రమాలను అందిస్తున్నారు. సుమారు 8 సంవత్సరాలుగా వికలాంగులు సుమారు 50 కుటుంబాలకు ప్రతి నెల సరిపడ్డ నిత్యావసర సరకులను అందిస్తున్న హెల్పింగ్ హ్యాండ్స్ నిర్వాహాకులు మునీర్‌బాషా ఆదివారం పట్టణంలోని హరహరబావి ప్రాంతాల్లోని పేద ముస్లిం కుటుంబంలో జరుగుతున్న వివాహానికి హాజరై బీరువాను అం దజేసారు. ఈ సందర్భంగా పాఠశాలకు చెందిన వివేకానంద పాఠశాల కరస్పాండెంట్ జితేంద్ర మాట్లాడుతూ హెల్పింగ్ హ్యాండ్స్ అందిస్తున్న సేవా కార్యక్రమాల్లో తాను పాల్గొనటం పేదలకు సహాయం అందించటం తన అదృష్టంగా వివరించారు. పేదలను ఆదుకోవటానికి ప్రతి ఒక్కరు ముందుకు రావాలని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమాల్లో హెల్పింగ్ హ్యాండ్స్ వ్యవస్థాపకులు మునీర్‌బాషా, సభ్యులు గరికపాటి రమేస్‌బాబు, కోళ్ళూరు హరినాయుడు, సుధా ల్యాబ్ నిర్వాహాకులు హబీబ్ తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణా చారిటబుల్ ట్రస్టుచే ఉచిత కంటి వైద్యశిబిరం



శ్రీకాళహస్తిరూరల్,మే 24 ప్రభాతవార్త

శ్రీకృష్ణాఛారిటబుల్ ట్రస్టు సారధ్యంలో ఆది వారం శ్రీకాళహస్తిలోని శుకబ్రహ్మాశ్రమం సార ధ్యంలో నిర్వహిస్తున్న భక్తకన్నప్ప కంటి ఆసుపత్రి పర్యవేక్షణలో 34వార్డులోని శ్రీరామమందిరంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహిం చారు.ఈ శిబిరంలో 80 మందికి కంటి వైద్యపరీక్షలు నిర్వహించారు. వారిలో 17 మందికి కంటి శుక్లాలు ఉన్నట్లు గుర్తించారు.5 మందికి డెర్రిజీఎం ఉన్నట్లు గుర్తించారు.వారందరికి ఉచితంగా శుకభ్రహ్మాశ్రమంలోని భక్తకంటి ఆసుపత్రిలో ఆపరేషన్లు చేయటానికి నిర్ణయించి ధృవీకరించారు.కంటి పరీక్షలు జరుపుకున్న వారికిశ్రీ కృష్ణాఛారిటబుల్ వ్యవస్థాపకులు మునికృష్ణాంరెడ్డి ప్రముఖ న్యాయవాది లక్ష్మీపతి ఓఆర్ఎస్ పాకెట్లతోపాటు మందులు అందించారు. డాక్టర్ జయచంద్ర మాట్లాడుతూ సమాజంలో ఛారిటబుల్ ట్రస్టు సేవలను కొనియాడారు.కార్యక్రమాల్లో రత్నం రెడ్డి,దామోదర్‌రెడ్డి, స్వాతి, లలిత,భాస్కర్‌ంరెడ్డి, జానకి రామానాయుడు,జనార్ధన్‌రెడ్డి,హరికృష్ణ, సురేష్‌ంరెడ్డి,

## కరుణిక సంఘంచే ప్రతిభా పురస్కారాలు

శ్రీకాళహస్తి,మే 24 ప్రభాతవార్త



శ్రీకాళహస్తి కరుణిక సంఘం చే ఆదివారం పది,ఇంటర్‌మీడియట్‌లో అత్యధిక మార్కులు సాదించిన విద్యార్థులను సత్కరించారు.ఈ కార్యక్రమాలకు ముఖ్యఅతిధిగా బార్ అసోసియేషన్ అద్యక్షులు ఆరంబాకం మునిప్రసాద్ ,ఉపాధ్యాయుడు రజనీకాంత్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేడు ప్రతిభకు అత్యదిక ప్రాధాన్యత సంతరించుకకుందన్నారు. అత్యధిక మార్కులు సాదించిన విద్యార్థులను సత్కరిస్తే వారు ఇంకా ఉత్సాహంగా ముందుకు సాగుతారన్నారు. ప్రతిసంవత్సరం ప్రతిభ చూపిన విద్యార్థులను సత్కరించుటకు సంఘం ముందుకు రావటం వారి సేవా నిరతికి నిదర్శనం అన్నారు.ఈ సందర్భంగా ప్రతిభ చూపిన విద్యార్థులను దుశ్శాలువలతో సత్కరించి మెమెంటోతో పాటు నగదు బహుమతులను ఆందించారు.ఈ కార్యక్రమాల్లో కె.ఉమాశంకర్, పి.సూర్య,ప్రకాష్, కే.రమేష్, యు.రజనీకాంత్,, వరదరాజులు, పండితులు, చెంచుకృష్ణపిళ్ళై, జి.శరత్‌కుమార్.పి.హేమచంద్ర విద్యార్థుల తల్లిదండ్రులు హాజరయ్యారు.

## శివయ్య సేవలో వైద్యశాఖ కార్యదర్శి

శ్రీకాళహస్తి,మే 24 ప్రభాతవార్త



శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన స్వయంభువు వాయులింగేశ్వరుని సేవలో ఆదివారం మెడికల్ మరియు హెల్త్ శాఖ కార్యదర్శి సౌరబ్‌గౌర్ కుటుంబసభ్యులతో దర్శించుకున్నారు.వారికి దక్షిణ గోపురం వద్ద వేదపండితులతో ఆలయ మర్యాదలతో చైర్మెన్ ధర్మకర్తల మండలి చైర్మెన్ కొట్టెసాయిప్రసాద్, ఇఒ బికె వెంకటేశులు ప్రోటోకాల్ ఎఇఒ మోహన్,ఎపిఆర్ఓ రవిలు స్వాగతం పలికారు. ఆలయంలోని స్వామి అమ్మవార్ల అంతరాలయ దర్శనం తరువాత మృత్యుంజయస్వామి ఆలయం వద్ద వారికి వేదపండితులతో ప్రత్యేకాశీర్వచనాలు అందించారు. ఇఒ వెంకటేశులు స్వామి అమ్మవార్ల చిత్రపటాలను అందించారు. ఆయనతో పాటు జిల్లా డిఎం అండ్ హెచ్ఓ బాలకృష్ణ ఉన్నారు. ఏర్పాట్లును ఆలయ ఎఇఒ విద్యాసాగర్‌రెడ్డి, టెంపుల్ ఇన్సెపెక్టర్ సుదర్శనం, పర్యవేక్షకుడు నాగభూషణం యాదవ్‌లు పర్యవేక్షించారు.

## జీవిత బీమా కొత్తకార్యవర్గం

శ్రీకాళహస్తి,మే 24 ప్రభాతవార్త



శ్రీకాళహస్తి జీవిత బీమా జోనల్ ఎడ్యుకేషన్ కమిటి సర్వసభ్యసమావేశం ఆదివారం జరిగి నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు ప్రకటించారు. జోనల్ కమిటి చైర్మెన్ చిట్టిబాబు ముఖ్యఅతిధిగా హాజరై సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా నేడు ప్రభుత్వ విధానాలపై సుదీర్ఘంగా చర్చించారు. కొత్త నిబంధనలతో కార్మికుల జీవితాలతో కేంద్రం ఆటలాడుకుంటుందని చర్చించారు. కాబట్టి రాబోవు రోజుల్లో తమ భద్రత కోసం సంఘటితంగా ఉండాలని చర్చించారు.ఈ సందర్భంగా నూతన కమిటి బ్రాంచి అధ్యక్షులుగా వి.ఈశ్వరయ్య, కార్యదర్శిగా కె.గోపి, కోశాధికారిగా బి.అంకయ్యలను ఎన్నుకున్నట్లు ప్రకటించారు. ఈకార్యక్రమాల్లో సోషల్ లైఫ్ నెంబర్ జిసుబ్రమణ్యం నాయుడు డి విజన్ అధ్యక్షుడు ప్రదీప్‌కుమార్,ప్రభుదాస్,హుస్సేన్ పద్మనాభంలు హాజరై నూతన కమిటి అధ్యక్షుడుగా ఎన్నుకున్న అధ్యక్షుడు అంకయ్యను సత్కరించారు.

## తాగునీటి సమస్య పరిష్కార దిశగా పంచాయతీ అధికారులు

నాగలాపురం, మే 24 ప్రభాతవార్త:



నాగలాపురం మండల కేంద్రంలోని పంచాయతీ కార్యాల య ఆవరణలో ఉన్న తాగునీటి ట్యాంకు కొన్ని నెలలుగా శుభ్రత లేక నిర్లక్ష్యానికి గురై ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తోంది. ట్యాంక్‌కు వెళ్లే మెట్లు విరిగిపోవడంతో ప్రమాదంజరిగే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు. పంచాయతీ అధికారులు వెంటనే చర్యలు చేపట్టి ఎంపీటీసీ ప్రేమ సెల్వకుమార్ సాకారంతో ట్యాంకు పరిసర ప్రాంతాలను శుభ్రపరచడంతో పాటు విరిగిపోయిన మెట్లకు మరమ్మతులు ప్రారంభించారు. తాగునీటి ట్యాంకుని పూర్తి స్థాయిలో శుభ్రపరచి ప్రజలకు సురక్షితమైన నీరు అందించేలా చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు. అధికారుల తక్షణం స్పందనపై ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఎండాకాలం కావడంతో నాగలాపురం మండలంలో తాగునీటి ఎద్దడి ఎక్కువగా ఉన్నందున అధికారులు నిర్లక్ష్యం చేయకుండా సకాలంలో తాగునీరు అందించాలని ప్రజలు కోరారు.

# మున్సిపాలిటి తొలగిస్తుంది!మేము ఆక్రమించుకుంటాం

శ్రీకాళహస్తి,మే 24 ప్రభాతవార్త



## కాలువలపై ఆక్రమణల తొలగింపు: మరో వైపు అక్రమణలు

శ్రీకాళహస్తి మున్సిపాలిటిలో ఆక్రమణల పర్వం విచ్చల విడిగా సాగుతున్నాయి. అయితే పట్టించుకునే దిక్కులేదు. కొత్త కమిషనర్లు వచ్చినపుడు ఆక్రమణల తొలగింపుకు చర్యలు తీసుకుంటున్నారు.కానీ పట్టించుకునే దిక్కులేదు. ముఖ్యంగా జయరామారావువీధిలోని కాలువలపై అక్రమణలను తొలగించటం మళ్ళీ గతం కన్నా ఇంకా ముందుకు రావటం జరుగుతుంది.దాంతో పరిస్థితి ఆగమ్యగోచరంగా మారుతుంది.మున్సిపాలిటి పరిధిలో అధికారులు ఓ వైపు ఆక్రమణలను తొలగిస్తుంటే మరో వైపు ఆక్రమణ దారులు రెచ్చిపోతున్నారు.బిపి అగ్రహారంలో మున్సిపాలిటి అధికారుల ఎందుకో పట్టించుకోవటం లేదు. కాలువలపై అక్రమణలను తొ లగిస్తుంటే మరో వైపు కొందరు కాలువలపై నిర్మాణాలకు పాల్పడుతున్నారు. వర్షాకాలం లోపల డ్రైనేజి వ్యయస్థను చక్కబెట్టకుంటే పరిస్థితి మరోలా ఉంటుంది. బిపి ఆగ్రహారంలో అసలే ఇరుకు రోడ్లు దానిలో కాలువలపై ఆక్రమ నిర్మాణాలను మున్సిపాలిటి తొలగిస్తుంటే మరో వైపు కొందరు దుకాణదారులు బరితెగించి ఆక్రమణలకు పాల్పడుతున్నారు. ఇక్కడ అధికారులు ఆక్రమణలను తొలగిస్తే రోడ్డు వెడల్పు అవుతుందని భావించిన ప్రజలకు మళ్ళీ ఆక్రమణలు సాగుతుండటంతో విస్తుపోతున్నారు. ఎక్కడైతే మున్సిపల్ అధికారులు ఆక్రమణలను తొలగిస్తుంటే అక్కడే కొందరు అల్పాహార షాపుల వారు అక్రమించుకోవటం తోపుడు బండ్లను ఏర్పాటు చేయటంతో ఎక్కడి సమస్య అక్కడే అన్నట్లు మారుతుంది.ఈ అక్రమ నిర్మాణాలపై మున్సిపల్ అదికారులు దృష్టిసారించకుంటే పరిస్థితి అగమ్యగోచరం కాగలదు.

# తిరుపతి డివిజన్

## కేవీబీ పురంలో ఎన్‌టీ రామారావు విగ్రహం ఏర్పాటు

కేవీబీ పురం, మే 24 ప్రభాతవార్త:



మండల కేంద్రమైన కేవీబీ పురంలో ఎన్‌టీఆర్ విగ్రహం ఏర్పాటుకు సత్యవేడు నియోజకవర్గ ఇన్‌చార్జి కూరపాటి శంకర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు మునస్వామి యాదవ్‌లు, ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో ఆదివారం భూమిపూజ చేశారు. శంకర్‌రెడ్డి సహకారంతో కేవీబీ పురం మండల అధ్యక్షుడు మునస్వామియాదవ్ ఆధ్వర్యంలో కేవీబీ పురం గ్రామ పంచాయతీలోఎన్‌టీఆర్ విగ్రహం భూమిపూజ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంత కాలానికి ఎన్‌టీఆర్ విగ్రహం చాలా తెలుగు ప్రజలకు దేవుడు విగ్రహం ఏర్పాటు ఎంతో సంతోషమైందని పలువురు కార్యకర్తలు, నాయకులు సంతోషం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. సుమారు 8 లక్షలతో నెల లోపే నిర్మించి ప్రారంభిస్తామని మునస్వామి యాదవ్ పేర్కొన్నారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు, పీఏసీఎస్ చైర్మన్ జి.ప్రకాష్‌నాయుడు, మాధవరెడ్డి, జాన్‌రవి, తిమ్మ సముద్రంసర్పంచ్ దొరబాబు నాయుడు, సర్పంచ్ సురేష్, మాజీ ట్రస్టు బోర్డు మెంబరు దామరపాక వెంకట కృష్ణయ్య, జి.లక్ష్మిపతి రాజు, మాజీ ఎంపీటీసీ బి.మునికృష్ణయ్య, బాల, ఎస్సీ సెల్ మునికృష్ణయ్య, అభిమానులు పాల్గొన్నారు.

## వైభవంగా ద్రౌపదీసమేత ధర్మరాజుల స్వామివారి వార్షికోత్సవం

కేవీబీ పురం, మే 24 ప్రభాతవార్త:



కేవీబీ పురం మండలం శ్రీనివాసపురం(మారప్పరెడ్డి కండ్రిగ) గ్రామంలో శ్రీ ద్రౌపదీ సమేత ధర్మరాజులస్వామివారి వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ మహోత్సవానికి ముఖ్య అతిథిగా సత్యవేడు నియోజకవర్గ ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ కూరపాటి శంకర్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా శంకర్‌రెడ్డి మాట్లాడుతూ అభివృద్ధి సంక్షేమపథకాలు అందజేస్తారని ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని గ్రామ ప్రజలకు హామీ ఇచ్చారు. దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం గ్రామంలో టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు మునస్వామియాదవ్ ఆధ్వర్యంలో వేసిన చేతిబోరుని ప్రారంభించారు. కార్యక్రమంలో టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు మునస్వామి యాదవ్, కొండూరు మండల తెలుగుదేశం పార్టీ నాయకుడు దూడల మాధవరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ ప్రకాష్ నాయుడు, సర్పంచ్ దొరబాబునాయుడు, సురేష్, నాయకులు, కార్యకర్తలు, శ్రీనివాసపురం గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మాతమ్మ అమ్మవారిని దర్శించుకున్న శంకర్‌రెడ్డి

కేవీబీ పురం, మే 24 ప్రభాతవార్త:



కేవీబీ పురం మండలం కాళంగి పంచాయతీలో శ్రీశ్రీశ్రీ రేణుక మాతమ్మ కొలుపు ఘనంగా జరిగింది. ముఖ్య అతిథులుగా సత్యవేడు నియోజకవర్గ ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ కూరపాటి శంకర్‌రెడ్డి, కేవీబీ పురం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఎం.మునస్వామి యాదవ్‌లు రేణుక మాతమ్మ కొలుపులో పాల్గొని అమ్మవారికి పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. అలాగే కండ్లూరు గ్రామంలో జరుగుతున్న గంగజాతరలో అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణపల్లి సురేంద్రనాయుడు, కాళంగి రిజర్వాయర్ రాజారెడ్డి, ధనంజయ నాయుడు, జయప్రకాష్ నాయుడు, నరసింహులు నాయుడు, పీఏసీ చైర్మన్ ప్రకాష్‌నాయుడు, దొరబాబునాయుడు, వెంకట కృష్ణయ్య, కాళంగి చలమయ్య కిష్టయ్య, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను సద్వినియోగం చేసుకోండి

తిరుపతి కార్పొరేషన్, మే 24 ప్రభాతవార్త:



ప్రతి సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించే డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ (ఎఫ్.ఏ.సి) శారదా దేవి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో మే 25 వ తేది సోమవారం ఉదయం 10 గంటల నుండి 2 గంటల వరకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం, 10.30 నుండి 11.30 గంటల వరకు డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. ఫోన్ ద్వారా పిర్యాదులు చేసేవారు 08772227208 కి కాల్ చేసి మాట్లాడవచ్చని, ఈ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాల్సిందిగా తిరుపతి ప్రజలకు కమిషనర్ (ఎఫ్.ఏ.సి) శారదా దేవి తెలియజేశారు.

## గజ వాహనంపై శ్రీ సదాశివేశ్వరుని సిద్విలాసం

పుత్తూరు రూరల్, మే 24 ప్రభాతవార్త:



పుత్తూరు పట్టణంలోని శ్రీ కామాక్షి సమేత శ్రీ సదాశివేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలసందర్భంగా రాత్రి స్వామి వారు, అమ్మవారు గజ వాహనంపై ఊరేగుతూ భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. మూల ఉత్సవ విగ్రహాలకు ఆలయ ఆవరణలో ఉన్న పరివార దేవతలకు కూడా ప్రత్యేక పూజలు చేశారు. ఆలయాన్ని విద్యుత్ దీపాలంకరణ మామిడాకులు సుందరంగా అలంకరించి వైభవంగా గజ వాహనంపై ఊరేగించారు. ఈ ఊరేగింపు కార్యక్రమం ఆలయం నుంచి కాపు వీధి, బజారువీధుల మీదుగా ఊరేగింపుగా ఆలయానికి చేరుకుంది. భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు.

## పారేటమ్మ ఉత్సవంలో ఎమ్మెల్యే

విజయపురం, మే 24 ప్రభాతవార్త:



మండలంలోని కేవీ పురం వడ్డిండ్లు గ్రామంలో పారేటమ్మ తిరుణాళ ఉత్సవంలో నగరి ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఆయనతో పాటు పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు అమ్మవారి భక్తులు పాల్గొన్నారు.

